# శాసనసభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం

తెలంగాణ శాసనసభలో శనివారం గ్రేటర్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం అసెంబ్లీలో అడుగుపెట్టే అవకాశం కల్పించిన బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, నియోజకవర్గ ప్రజలు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలిపారు.



జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్



కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత



ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్



ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్



రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్



చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

## 18 నుంచి బ్లాక్‌చైన్ టెక్నాలజీపై వర్క్‌షాప్

సిటీబ్యూరో, డిసెంబర్ 9 (నమస్తే తెలంగాణ) : జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో బ్లాక్‌చైన్ టెక్నాలజీ అనే అంశంపై ఈ నెల 18 నుంచి 22 వరకు ఆన్‌లైన్‌లో వర్క్‌షాప్ నిర్వహించనున్నారు. యూనివర్సిటీలోని కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ సైబర్ సెక్యూరిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్ శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ వర్క్‌షాపును యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కట్టా నరసింహారెడ్డి ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ గోవర్ధన్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మంజూర్ హుస్సేన్ పాల్గొననున్నారు. బీటెక్, బీసీఏ, ఎంసీఏ, ఎంటెక్‌తో పాటు దీనికి సమానమైన కోర్సులు చేస్తున్న వారితో పాటు ఫ్యాకల్టీ, రీసెర్చ్ స్కాలర్‌లు కూడా ఈ వర్క్‌షాపులో పాల్గొనేందుకు అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి రూ.1000 రిజిస్ట్రేషన్ ఫీజుగా నిర్ణయించారని, రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఈ నెల 16 వరకు గడువు విధించినట్లు జేఎన్‌టీయూ అధికారులు తెలిపారు. రిజిస్ట్రేషన్, ఇతర వివరాలకు జేఎన్‌టీయూ అధికారిక వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

## జోస్ అలుక్కాస్ నిత్యారా ఆవిష్కరణ

సిటీబ్యూరో, డిసెంబర్ 9 (నమస్తే తెలంగాణ): జోస్ అలుక్కాస్ సరికొత్త ప్రీమియం డైమండ్ కలెక్షన్ 'నిత్యారా'ను ప్రవేశపెట్టింది. హైదరాబాద్‌లో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో ఈ ఆభరణాల కలెక్షన్‌ను దక్షిణ భారత సినీతార కీర్తి సురేశ్ శనివారం విడుదల చేశారు. ఆభరణాల తయారీలో ఆధునిక హంగులను పొందుపర్చినట్లు నిర్వాహకులు తెలిపారు. వజ్రాలు, రత్నాలు.. నిపుణులైన డిజైనర్లు, ప్రావీణ్యం కలిగిన కళాకారుల ద్వారా రూపుదిద్దుకున్నట్లు యజమాన్యం తెలిపింది. కచ్చితమైన పనితనం, నాణ్యతతోపాటు ప్రత్యేక డిజైన్ కలిగి ఉన్నది. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్లు వర్ఘీస్ అలుక్కా, పాల్ జె అలుక్కా, జాన్ అలుక్కా పాల్గొన్నారు.




ఆభరణాలను ఆవిష్కరిస్తున్న సినీతార కీర్తి సురేశ్ తదితరులు

## అద్రాస్‌పల్లి భూములు కబ్జాకు గురికాకుండా చర్యలు

- మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

మేడ్చల్, డిసెంబర్9(నమస్తే తెలంగాణ): మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కీసర రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. అద్రాస్‌పల్లి గ్రామంలోని సర్వే నంబర్ 235లో ఉన్న 15 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎవరూ ఆక్రమించకుండా అవసరమైన చర్యలు చేపట్టామని, అందుకు ప్రత్యేకంగా కీసర ఆర్డీవో రాజేశ్‌కుమార్‌కు బాధ్యతలు అప్పగించినట్లు వివరించారు. భూములను సర్వే చేయిస్తున్నామని, సర్వేలో కబ్జాకు పాల్పడినట్లు తెలితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుని భూములను స్వాధీనం చేసుకుంటామన్నారు. ఈ ప్రాంతంలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములకు సంబంధించి అందరికి న్యాయం జరిగేలా చూస్తామని, స్థానికులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. భూములకు సంబంధించి పూర్తి వివరాలను కీసర ఆర్డీవో రాజేశ్‌కుమార్‌కు అందజేయాలని ఆదేశించినట్లు కలెక్టర్ గౌతమ్ వెల్లడించారు.